**భారతీయ జనతా పార్టీ - తెలంగాణ**
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆: 040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 13.07.2017

# పత్రికా ప్రకటన

రాష్ట్ర ప్రభుత్వం మద్యంను ప్రధాన ఆదాయ వనరుగా చేసుకోవడం వల్ల మద్యం సేవించిన భర్త వల్ల పేద మహిళలు ఆర్థికంగా నష్టపోవడమేకాకుండా కుటుంబ పోషణ మరింత భారమవుతుందని, మద్య నియంత్రణపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥ కె. లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో నేడు నిర్వహించిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశానికి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ఆకుల విజయ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వ మహిళా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికి చేర్చేందుకు మహిళా కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు. సుకన్య సమృద్ధి యోజన, బేటి బఛావో- బేటి పఢావో, ప్రసవించిన స్త్రీలకు రూ. 6 వేలు పారితోషికం, ఉజ్వల పథకం ద్వారా పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ముద్రా బ్యాంకు ద్వారా రుణాలు, ప్రసూతి సెలవులను 26 వారాలకు పెంచడం, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి ప్రతి బ్యాంకు మహిళకు రూ. 10 లక్షల నుండి కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పించడం, తదితర పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని డా॥ లక్ష్మణ్ కోరారు.

రెండు పడకల గదుల విషయంలో, మద్య నియంత్రణ కోసం, ప్రజా సమస్యలపై విస్తృతంగా పోరాటాలు చేపట్టాలి. రాష్ట్రంలో ఉన్నది ప్రజా సంక్షేమ ప్రభుత్వమా? లేక మద్యాన్ని అమ్మే ప్రభుత్వమా? క్లబ్-పబ్బు సంస్కృతి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విచ్చల విడిగా పెరిగింది. రాయితీలు, సబ్సిడీలతోపాటు ఒకటి కొంటే మరొకటి ఉచితంగా ఇస్తున్న బార్లు, క్లబ్బులపై చర్యలేవి అని డా॥ లక్ష్మణ్ ప్రశ్నించారు.

ప్రజలు ఊరారా త్రాగునీరు కోసం ఉద్యమిస్తుంటే, ఊరూరా బార్లు, బీర్లు వస్తున్నాయి. దీనిపై కఠినంగా వ్యవహరించాలి. మద్యం సేవించి వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అనేక మంది మహిళలు కుటుంబ సభ్యులను కోల్పోవడం ద్వారా అనాథలవుతున్నారు. తీరని దుఃఖంతో జీవితాంతం బాధను అనుభవిస్తున్నారని డా॥ లక్ష్మణ్ ఆవేదను వ్యక్తం చేశారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి మహిళా మోర్చా భారీఎత్తున కార్యక్రమాలను రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలకు పేర్లుమార్చి టిఆర్ఎస్ ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్రమంత్రి వర్గంలో ఒక్క మహిళ కూడా లేకపోవడం మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారితకోసం పాటుపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని డా॥ లక్ష్మణ్ అన్నారు.

వితంతువులు సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా మహిళా మోర్చా కార్యకర్తలు చైతన్యవంతం చేయడానికి కార్యక్రమాలను రూపొందించాలి. రాష్ట్ర ప్రభుత్వం వితంతు మహిళల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డా॥ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కె. పుష్పలీల, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి కుమారి బంగారు శృతి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి రజనీ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.

**కార్యాలయ కార్యదర్శి**